TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

అనుక్షణం ప్రజల పక్షం... తెలుగు దిన పత్రిక

WANTED రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 1 సంచిక - 345 శనివారం 25 జనవరి 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts




4

### బాలికలు సమాజంలో ఎదుగుటకు ప్రోత్సహించాలి

- రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

## ఏపీకి 17వ స్థానం ,తెలంగాణకు 8వ స్థానం

### 2022-23 ఆర్థిక ఆరోగ్య డేటా విడుదల చేసిన నీతి ఆయోగ్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వారధిలా వ్యవహరించే నీతి ఆయోగ్ 2022-23 ఏడాదికి గాను ఆర్థిక ఆరోగ్య డేటా విడుదల చేసింది. 2022-23లో ఏపీ 17వ స్థానంలో నిలిచినట్టు నీతి ఆయోగ్ పేర్కొంది. ఆ ఏడాది ఏపీ ఆర్థిక ఆరోగ్య స్థితి అత్యంత దయనీయంగా ఉందని తెలిపింది. అదే సమయంలో తెలంగాణ 8వ స్థానంలో నిలిచిందని వెల్లడించింది. 2022-23లో పంజాబ్ మినహా మిగతా రాష్ట్రాల ఆర్థిక ఆరోగ్య స్థితి బాగుందని వివరించింది. రాష్ట్రాల రెవెన్యూ సమీకరణ, వ్యయం, అప్పులు, చెల్లింపుల సామర్థ్యం తదితర అంశాల ప్రాతిపదికగా నీతి ఆయోగ్ ఈ నివేదిక రూపొందించింది. 16వ ఆర్థిక సంఘం చైర్మన్ ఈ నివేదికను విడుదల చేశారు.

NITI Aayog

### జన్మతః పౌరసత్వ రద్దుపై

## ట్రంప్‌కు కోర్టు షాక్!

**ప్రమాణ స్వీకారం చేస్తూనే జన్మతః పౌరసత్వాన్ని రద్దు చేస్తూ ట్రంప్ ఆదేశాలు**

**వీటిని సవాలు చేస్తూ కోర్టులను ఆశ్రయించిన 22 రాష్ట్రాలు**

**ట్రంప్ ఆదేశాలను తాత్కాలికంగా పక్కనపెట్టిన సియాటిల్ కోర్టు**



జన్మతః పౌరసత్వాన్ని రద్దు చేస్తూ ప్రపంచాన్ని నిర్ఘాంతపరిచిన అమెరికా నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు సియాటిల్ ఫెడరల్ కోర్టు షాకిచ్చింది. ట్రంప్ ఆదేశాలు రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ వాటిని తాత్కాలికంగా నిలిపివేసిందిమిగతాది 2లో...

## సిఐడికి కిడ్నీ రాకెట్ కేసు

మంత్రి దామోదర రాజనర్సింహఆదేశం

కేసు పూర్వాపరాలను సమీక్షించిన మంత్రి

తమిళనాడు, కేరళ, కర్ణాటకప్రభుత్వాలకు సమాచారం ఇవ్వాలని అధికారులకు సూచన




హైదరాబాద్: జనవరి24(జర్నలిస్ట్ వార్త):
అలకనంద హా స్పిటల్‌లో జరిగిన కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ వ్యవహారంపై పూర్తిస్థాయి విచారణ కోసం కేసును సీఐడీ కి అప్పగించాలని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించా రు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను వెం టనే విడుదల చే యాలని ఆరోగ్య శాఖ కార్యద ర్శి క్రిస్టినా జడ్ చొంగ్తుకు మంత్రి సూచించా రు. ఇలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలను సహించేది లేదని హెచ్చరించారు. ఈ వ్యవహారాన్ని చాలా సీరియస్‌గా పరిగణిస్తున్నామని తెలిపారు.కేసుతో సంబంధం ఉన్నవాళ్లందరిని కఠినంగా శిక్షించాలని, ఇందుకు అవసరమైన అన్ని ఆధారాలను సేకరించాలన్నారు. నగరంలోని అలకనంద హాస్పిటల్‌లో జరిగిన కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ వ్యవహారంపై మంత్రి దామోదర రాజనర్సింహ శుక్రవారం తన నివాసంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. నిపుణుల కమిటీ ఇచ్చిన ప్రిలిమినరీ రిపోర్ట్‌ను మంత్రి పరిశీలించారు. అలకనంద హాస్పిటల్‌లో ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్జరీలకు ఎటువంటి అనుమతి లేదని, నిబంధనలకు విరుద్ధంగా సర్జరీలు జరిగాయని అధికారులు మంత్రికి వివరించారు.**మిగతాది 2లో...**

# 20 లక్షల ఇండ్లు ఇవ్వండి

## కేంద్రమంత్రి ఖట్టర్‌తో సమీక్షలో సిఎం రేవంత్ విజ్ఞప్తి

తెలంగాణ ఇళ్ల నిర్మాణానికి సమగ్రమైన డాటా, పూర్తి ప్రణాళిక

మెట్రో ఫేజ్-2 కింద ఆరు కారిడార్లను గుర్తించాం

మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు చేయూతనివ్వండి







హైదరాబాద్, జనవరి24(జర్నలిస్ట్ వార్త):
ప్రధానమంత్రి ఆవాస్ యోజన (అర్బన్) 2.0 కింద తెలంగాణకు 20 లక్షల ఇండ్లు మంజూరు చేయాలని కేంద్ర గృహ నిర్మాణ, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. దేశ పట్టణ జనాభాలో ఎనిమిది శాతం ప్రజలు తెలంగాణలో ఉన్నారని సీఎం తెలిపారు. పీఎంఎవై (యూ)తోపాటు పట్టణాభివృద్ధి, విద్యుత్ శాఖల పనితీరుపై కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ శుక్రవారం సమీక్ష నిర్వహించారు. బేగంపేటలోని హోటల్ ఐటీసీ కాకతీయలో కేంద్ర మంత్రి మనోహర్ లాల్ కట్టర్ తో అర్బన్ అండ్ పవన్ సెక్టర్‌పై జరిగిన సమీక్షా సమావేశానికి హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పలువురు అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రపర్యటనలో ఉన్న కేంద్రమంత్రి ఖట్టర్ ఉదయం కరీంనగర్‌లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం హైదరాబాద్ చేరుకుని సిఎంతో సమీక్షించారు. **మిగతాది 2లో...**

## బనకచర్ల విషయంలో హరీశ్ రావు చేసిన ఆరోపణలు సరికాదు




2లో

**ఏపీ చేపట్టిన బనకచర్ల ప్రాజెక్టుపై స్పందించిన ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**బీఆర్ఎస్ హయాంలో నదీజలాల విషయంలో నష్టం జరిగిందన్న ఉత్తమ్**

**బీఆర్ఎస్ హయాంలో జరిగిన నష్టాన్ని తగ్గించే ప్రయత్నం చేస్తున్నామని వెల్లడి**

**బనకచర్లపై అభ్యంతరాలు తెలుపుతూ నిర్మలా సీతారామన్‌కు లేఖ రాసినట్లు వెల్లడి**

### కాంగ్రెస్ పాలనపై అన్ని వర్గాల

# ప్రజల్లో తీవ్ర అసంతృప్తి

మళ్లీ వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే..కెసిఆర్ సిఎం

సిరిసిల్లలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న కెటిఆర్



రాజన్న సిరిసిల్ల, జనవరి24(జర్నలిస్ట్ వార్త):
:కాంగ్రెస్ పాలనపై అన్ని వర్గాల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని మళ్లీ ఎన్నికలు రాగానే ప్రజలు తగిన నిర్ణయం తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నారని, **మిగతాది 2లో...**

## రాజకీయాలకు విజయసాయిరెడ్డి గుడ్ బై

రాజ్యసభకు కూడా రాజీనామా చేస్తున్నట్లు వెల్లడి

తనను ఆదరించిన జగన్‌కు కృతజ్ఞతలు వెల్లడి



## టిడిఎస్ పథకం రద్దు కోరుతూ పిటిషన్

తిరస్కరించిన సుప్రీంకోర్టు



2లో

# డిజైన్ల లోపమే మేడిగడ్డకు శాపం

**ఘోష్ కమిషన్ ఎదుటఎల్ అండ్ టి హైడల్ ప్రాజెక్టు ఉపాధ్యక్షుడు వెల్లడి**

**నీటిపారుదలశాఖ రివైజ్డ్ డిజైన్లు ఇవ్వలేదు**

**నాలుగేళ్లలో తీవ్రత పెరిగి బ్యారేజీ కుంగింది :**

**ఎల్ అండ్ టి ప్రాజెక్టు డైరెక్టర్ వాంగ్మూలం**

హైదరాబాద్
జనవరి24(జర్నలిస్ట్ వార్త):
మేడిగడ్డ బ్యారేజ్‌ను నిర్మించిన ఎల్ అండ్ సంస్థ ప్రతినిధులు ముగ్గురు శుక్రవారం జస్టిస్ పీసీ ఘోష్ కాళేశ్వరం కమిషన్ ఎదుట హాజరయ్యారు. ఈ సందర్భంగా మేడిగడ్డ బ్యారేజిలో ఏడో బ్లాక్ కుంగడానికి దారితీసిన పరిస్థితులపై ఎల్ అండ్ టి ప్రతినిధులపై కమిషన్ ప్రశ్నలు సంధించింది.
**మిగతాది 2లో...**



# సిఐడికి కిడ్నీ రాకెట్ కేసు

(మొదటి పేజి తరువాయి)

మన రాష్ట్రంతో పాటు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన వ్యక్తులకు ఈ అక్రమ వ్యవహారంతో సంబంధం ఉందన్నారు.అమాయకులు, అత్యంత నిరుపేదల ఆర్థిక దుస్థితిని ఆసరాగా తీసుకుని, వారిని మభ్యపెట్టి కిడ్నీల డొనేషన్‌కు ఒప్పిస్తున్నారని పేర్కొన్నారు. అలకనంద హాస్పిటల్‌లో తమిళనాడుకు చెందిన ఇద్దరు మహిళల నుంచి కిడ్నీలు తీసుకుని, కర్ణాటకకు చెందిన వారికి అమర్చారని అధికారులు తెలిపారు. అలకనంద హాస్పిటల్‌ను సీజ్ చేశామని, హాస్పిటల్ ఓనర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారని మంత్రికి వివరించారు. ఈ కేసులో లోతైన విచారణ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కేరళ రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ వ్యవహారం గురించిన సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. గతంలో ఇలాంటి కేసు కేరళలో నమోదైన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. గతంలో జరిగిన వ్యవహారాలకు, ప్రస్తుత కేసుకు ఏమైనా సంబంధం ఉందా అన్నది ఆరా తీయాలని దిశానిర్దేశం చేశారు. ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ అక్రమాలలో ప్రైవేటు అంబులెన్స్ డ్రైవర్ల పాత్ర ఉన్నట్టు గతంలో వచ్చిన ఆరోపణలను గుర్తు చేసిన మంత్రి, ఆ దిశగా కూడా విచారణ జరపాలని ఆదేశించారు.ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్స్‌లో జరుగుతున్న శస్త్ర చికిత్సలపై నిఘా ఉంచాలని చెప్పారు. గర్భిణుల వివరాలను నమోదు చేస్తున్నట్టుగానే, ఇతర్ సర్జరీలకు సంబంధించిన వివరాలను నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. హాస్పిటళ్లకు అనుమతులు ఇచ్చేటప్పుడు, రిజిస్ట్రేషన్ రెన్యువల్ చేసేటప్పుడు అన్ని వివరాలను పూర్తి స్థాయిలో పరిశీలించాలని సూచించారు. అనుమతుల జారీలో నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో జరుగుతున్న ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్లపై ఆడిట్ నిర్వహించాలని గతంలోనే మంత్రి ఆదేశాలు జారీ చేశారు.

# తెలంగాణకు 20 లక్షల ఇండ్లు మంజూరు చేయండి

(మొదటి పేజి తరువాయి)పీఎంఏవై 2.0లో చేరిన తొలి రాష్ట్రమైన తెలంగాణ ఇళ్ల నిర్మాణానికి సమగ్రమైన డాటా, పూర్తి ప్రణాళికతో సన్నద్ధంగా ఉన్నందున రాష్ట్రానికి 20 లక్షల ఇళ్లు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. దేశంలోని మహా నగరాలైన ఢిల్లీ, చెన్నై, బెంగళూరుతో పోల్చితే హైదరాబాద్‌లో మెట్రో కనెక్టివిటీ తక్కువగా ఉందని, ఈ నేపథ్యంలో మెట్రో ఫేజ్-2 కింద ఆరు కారిడార్లను గుర్తించామని మనోహర్‌లాల్‌కు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కారిడార్ -4: నాగోల్-శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం (36.8 కి.మీ.), కారిడార్-5: రాయదుర్గం-కోకాపేట నియోపొలిస్ (11.6 కి.మీ.), కారిడార్-6: ఎంజీబీఎస్-చాంద్రాయణగుట్ట (7.5 కి.మీ.), కారిడార్-7: మియాపూర్-పటాన్‌చెరు (13.4 కి.మీ.), కారిడార్-8: ఎల్ బీ నగర్-హయత్ నగర్ (7.1 కి.మీ), కారిడార్- 9: రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం-ఫోర్త్ సిటీ (స్కిల్ యూనివర్సిటీ) (40 కి.మీ.) ఉన్నాయని వివరించారు. మొదటి అయిదు కారిడార్ల (76.4 కిమీ) కోసం డీపీఆర్లు పూర్తయ్యాయని కేంద్ర మంత్రి



ఖట్టర్ దృష్టికి సీఎం రేవంత్ రెడ్డి తెచ్చారు. ఈ కారిడార్ల నిర్మాణానికి రూ.24,269 కోట్లు వ్యయమవుతుందన్నారు. డీపీఆర్లు ఆమోదించడం తోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యం (జేవీ) కింద చేపట్టి నిధులు కేటాయించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు.

మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు చేయూతనివ్వాలని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మూసీలో మురుగు చేరకుండా నదికి ఇరువైపులా 55 కి.మీ. (మొత్తంగా 110 కి.మీ.) కాలువలు, బాక్స్ డ్రెయిన్లు, ఎస్టీపీల నిర్మాణానికి రూ.10 వేల కోట్లు కేటాయించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగరంతోపాటు సమీపంలోని 27 పట్టణ పాలక సంస్థల పరిధిలో మురుగు నీటి నెట్‌వర్క్ నిర్మాణానికి రూ.17,212 కోట్లతో సమగ్ర మురుగునీటి మేజర్ ప్లాన్ (సీఎస్ఎంపీ) తయారు చేశామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. అమృత్ 2.0 లేదా ప్రత్యేక ప్రాజెక్టుగా సీఎస్ఎంపీని గుర్తించి నిధులు సమకూర్చాలని కేంద్ర మంత్రి ఖట్టర్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో రెండో పెద్ద నగరమైన వరంగల్ సమగ్రాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మాస్టర్ ఎ÷-లాన్‌ను నోటిఫై చేసిందని సీఎం రేవంత్ రెడ్డి తెలియజేశారు. వరంగల్‌లో రూ.41,70 కోట్లతో సమగ్ర భూగర్భ నీటి పారుదల (యూజీడీ) పథకాన్ని చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు.

# డిజైన్ల లోపమే మేడిగడ్డకు శాపం

(మొదటి పేజి తరువాయి)

ఈ సందర్భంగా సెకనుకు 6 మీటర్ల వేగం(షూటింగ్ వెలాసిటీ)తో బ్యారేజ్ గేట్ల నుంచి వరద బయటకి దూకి దిగువన నేలను తాకుతుందనే అంచనాలతో సీడీవో విభాగం డిజైన్లను రూపొందించగా, వాస్తవ వేగం సెకనుకు ఏకంగా 16 మీటర్లు ఉందని ఐఐటీ రూర్కీ నిర్వహించిన అధ్యయనంలో తేలిందని ఎల్ అండ్ టీ హైడల్ ప్రాజెక్టు విభాగం ఉపాధ్యక్షుడు ఎస్.సురేష్‌కుమార్ కాళేశ్వరం కమిషన్ ముందు స్పష్టం చేశారు. బ్యారేజ్ డిజైన్లపై సమీక్ష నిర్వహించి లోపాలున్నట్లుగా ఐఐటీ రూర్కీ తేల్చిందని ఆయన తెలిపారు.మేడిగడ్డ బ్యారేజ్‌ను తొలిసారిగా 2019లో నీటితో నింపగా, అదే ఏడాది బ్యారేజ్‌కు భారీ నష్టం జరిగిందని ఎల్ అండ్ టీ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎంవీ రామకృష్ణా రాజు వెల్లడించారు.

వరదలు తగ్గినాక గేట్లను దించి పరిశీలించగా బ్యారేజ్ దిగువన సీసీ బ్లాకులు కొట్టుకుపోయి అప్రాన్ పూర్తిగా ధ్వంసమైనట్లు గుర్తించి నీటిపారుదల శాఖకు తాము నివేదిక ఇచ్చామన్నారు. బ్యారేజ్‌లో ఉన్న లోపాలు సరిదిద్దేందుకు రివైజ్డ్ డిజైన్లు, డ్రాయింగ్స్‌ను నీటిపారుదల శాఖ తమకు అందించలేపోయిందని వెల్లడించారు. దాంతో సమస్య తీవ్రత పెరిగి 2023 అక్టోబర్ 21న 7వ బ్యారేజ్ కుంగిపోయిందని ఆయన తెలిపారు. నిర్మాణం పూర్తి అయిన తర్వాత బ్యారేజ్‌ను వరుసగా ఐదేండ్ల పాటు పూర్తిస్థాయిలో నీటితో పూర్తిగా నింపి ఉంచడం వల్ల నిబంధనల ప్రకారం వర్షాకాలానికి ముందు, ఆతర్వాత తనిఖీలు నిర్వహించేందుకు అవకాశం కూడా లేకుండాపోయిందని వివరించారు. మేడిగడ్డతో పాటు ఇతర బ్యారేజ్ లకు 2019లో ఒకే తరహా సమస్యలు ఉత్పన్నమైనప్పుడు నీటిపారుదల శాఖలోని సెంట్రల్ డిజైన్స్ ఆర్గనైజేషన్(సీడీఓ) డిజైన్ ఇంజనీర్ల ఆధ్వర్యంలో తెలంగాణ స్టేట్ ఇంజనీరింగ్ రిసెర్చ్ ల్యాబొరేటరీస్(టీఎస్ఈఆర్ఎల్)తో మళ్లీ మోడల్ స్టడీస్ నిర్వహించాలని క్షేత్ర స్థాయిలోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తనపై అధికారులకు లేఖ రాశారు.

మేడిగడ్డతో పాటు ఇతర బ్యారేజ్‌లకు జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు 2020 జూన్‌లో సెంట్రల్ వాటర్ పవర్ రిసెర్చ్ స్టేషన్(సీడబ్ల్యూపీఆర్ఎస్) నిపుణులు, సీడీఓ ఇంజనీర్లు క్షేత్ర స్థాయిలో సందర్శించి పరీక్షించారు. బ్యారేజ్ నుంచి విడుదలయ్యే వరద ప్రవాహ వేగాన్ని(షూటింగ్ వెలాసిటీ) తగ్గించే వేర్వేరు ప్రత్యామ్నాయాలతో టీఎస్ఈఆర్ఎల్‌తో కలిసి సీడీఓ బృందం మోడల్ స్టడీస్ నిర్వహించింది. బ్యారేజ్ కు రక్షణ కల్పించేందుకు గాను ఎనర్జీ డిస్సిపేషన్ పనులకు సంబంధించిన డిజైన్లను రూపొందించాలని 2020 ఫిబ్రవరిలో నీటిపారుదల శాఖ ఈఎన్‌సీ ఆ శాఖ సీడీఓను ఆదేశించారు. టీఎస్ఈఆర్ఎల్ నిర్వహించిన 2డీ మోడల్ స్టడీస్ ఆధారంగా బ్యారేజ్ దిగువన తగిన రీతిలో ఎనర్జీ డిస్సిపేషన్ ఏర్పాట్లను చేసేందుకు డిజైన్లను అందించాలని 2021 మార్చిలో ఈఎన్‌సీకి మళ్లీ ఎస్ఈ లేఖ రాశారు. రిటైర్డ్ ఈఎన్‌సీలతో కూడిన నిపుణుల కమిటీ 2022 మార్చిలో మేడిగడ్డతో పాటు ఇతర బ్యారేజ్‌ను సందర్శించి షూటింగ్ వెలాసిటీని తగ్గించాల్సిన అవసరముందని తెలిపారని, అయినా రివైజ్డ్ డిజైన్లు అందించకపోవడంతో బ్యారేజ్ కుంగింది అని ఎల్ అండ్ టీ ప్రాజెక్ట్ మేనేజర్ ఎంవీ రామకృష్ణా రాజు వివరంగా వెల్లడించారు.

దాంతో నీటిపారుదల శాఖ ఇచ్చిన డిజైన్లు, డ్రాయింగ్స్ సరైనవేనా ? అని పరీక్షించాల్సిన బాధ్యత మీకు లేదా ? అని కమిషన్ ఆయన్ను ప్రశ్నించగా, పీస్ రేటు కాంట్రాక్టు విధానంలో పనులు దక్కించుకున్న తమకు డిజైన్ల తయారీతో సంబంధం ఉండదని స్పష్టం చేశారు. ఆ డిజైన్లతో బ్యారేజ్ ను నిర్మించగలమా? లేదా? అన్న అంశాన్ని మాత్రం పరిశీలించినట్లు ఆయన వెల్లడించారు. గడువులోగా పూర్తి చేయాలని ఒత్తిడి ఉన్నా నాణ్యతలో రాజీపడలేదన్నారు. బరాజ్ నుంచి తొంబై వరకు కాంక్రీట్ నమూనాలకు విజిలెన్స్ విభాగం సేకరించి నాణ్యత పరీక్షలు నిర్వహిస్తే ప్రమాణాలకు మించిన నాణ్యత ఉన్నట్టు తేలిందని ఆయన చెప్పారు.

**లోపాలపై 'ఎల్ అండ్ టీ' మాజీ ఉద్యోగి లేఖ**

మేడిగడ్డ బ్యారేజ్ నిర్మాణంలో తప్పులు జరిగినట్టు కమిషన్‌లో అఫిడవిట్ దాఖలు చేసిన ఎల్ అండ్ టీ మాజీ ఉద్యోగి అమర్‌పాల్ సింగ్ వ్యవహారంపై స్పందించేందుకు ఎంవీ రామకృష్ణా రాజు నిరాకరించారు. లోపాలకు సంబంధించి సంస్థ అంతర్గత మెయిల్స్‌ను అమర్‌పాల్ సింగ్ ఆధారాలుగా సమర్పించినట్టు ఈ సందర్భంగా కమిషన్ గుర్తు చేసింది. అనధికారంగా సేకరించిన ఈ లేఖలను సాక్ష్యంగా పరిగణించలేమని స్పష్టం చేసింది. అమర్‌పాల్ తొలుత ప్రభుత్వంతో జరిగిన చర్చల్లో సంస్థ తరపున పాల్గొన్నారని ఎల్ అండ్ టీ ప్రాజెక్ట్ మేనేజర్ ఎంవీ రామకృష్ణా రాజు కమిషన్‌కు తెలిపారు.

**ముందే హెచ్చరించిన ఐఐటీ ప్రొఫెసర్**

నిపుణుడు, ప్రొఫెసర్ రామరాజు బ్యారేజ్‌ను సందర్శించి 2022 వర్షాకానికి ముందే షూటింగ్ వెలాసిటీని తగ్గించే ఏర్పాట్లను తక్షణమే చేయాలని, లేకుంటే బ్యారేజ్ దెబ్బతింటుందని హెచ్చరించారని ఎల్ అండ్ టీ డీజీఎం రజనీష్ పి.చౌహాన్ తెలిపారు. బ్యారేజ్‌లో లోపాలను సరిదిద్దకపోవడంతో క్రమంగా తీవ్రత పెరిగి బ్యారేజ్ కుంగిందన్నారు. కుంగిపోయిన ఏడో బ్లాక్‌కు మరమ్మతులు సాధ్యం కాదని, పూర్తిగా దానిని తిరిగి నిర్మించక తప్పదని ఆయన అభిప్రాయపడ్డారు. నిర్మాణ సమయంలో బ్యారేజ్ డిజైన్లలో లోపం ఉన్నట్లుగా తమకు కనిపించలేదని కమిషన్ అడిగిన ప్రశ్నకు రజనీష్ చౌహాన్ బదులిచ్చారు.

## రాజకీయాలకు విజయసాయిరెడ్డి గుడ్ బై

వైసీపీ సీనియర్ నేత విజయసాయి రెడ్డి కీలక ప్రకటన చేశారు. రాజకీయాలకు గుడ్ బై చెప్పారు. రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ఆయన శుక్రవారం ట్వీట్ చేశారు. శనివారం ఉదయం తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేస్తానని పేర్కొన్నారు. ఇది పూర్తిగా వ్యక్తిగత నిర్ణయమని, ఏ పార్టీలోనూ చేరడం లేదని విజయసాయి రెడ్డి ఎక్స్ లో తెలిపారు. చంద్రబాబు కుటుంబంతో వ్యక్తిగత విభేదాలు లేవని, పవన్ కళ్యాణ్‌తో చిరకాల స్నేహం ఉందని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. రాజకీయాల నుంచి తప్పుకుంటున్నాను. రాజ్యసభ సభ్యత్వానికి 25వ తేదీన రాజీనామా చేస్తున్నాను. ఏ రాజకీయపార్టీలో చేరడం లేదు. వేరే పదవులో, ప్రయోజనాలో లేక డబ్బు ఆశించి రాజీనామా చేరడంలేదు. ఈ నిర్ణయం పూర్తిగా నా వ్యక్తిగతం. ఎలాంటి ఒత్తిళ్లు లేవు. ఎవరూ ప్రభావితం చెయ్యలేదు. నాలుగు దశాబ్దాలుగా, మూడు తరాలుగా నన్ను నమ్మి ఆదరించిన వైఎస్ కుటుంబానికి రుణపడి ఉన్నాను.రెండుసార్లు రాజ్యసభ సభ్యుడిగా అవకాశం ఇచ్చిన జగన్‌కు, తనను ఇంతటి ఉన్నతస్థాయికి తీసుకెళ్ళిన భారతమ్మకు సదా కృతజ్ఞుడిని. జగన్‌కు మంచి జరగాలని కోరుకుంటున్నా. పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా, రాజ్యసభలో ఫ్లోర్ లీడర్‌గా, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా, పార్టీ, రాష్ట్ర ప్రయోజనాల కోసం చిత్తశుద్ధితో శక్తివంచన లేకుండా కృషి చేశా. కేంద్రానికి రాష్ట్రానికి మధ్య వారధిలా పనిచేశా. దాదాపు తొమ్మిది సంవత్సరాలు ప్రోత్సహించి కొండంత బలాన్ని, మనో ధైర్యాన్నిచ్చి తెలుగురాష్ట్రాల్లో నాకు గుర్తింపునిచ్చిన ప్రధాని నరేంద్ర మోడీకి, హోంమంత్రి అమిత్ షాకు ప్రత్యేక ధన్యవాదాలు. టీడీపీతో రాజకీయంగా విభేదించా. కానీ చంద్రబాబు కుటుంబంతో వ్యక్తిగతంగా విభేదాలు లేవు. పవన్ కళ్యాణ్ తో చిరకాల స్నేహం ఉంది. నా భవిష్యత్తు వ్యవసాయం. సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో ఆదరించిన రాష్ట్ర ప్రజలకు, మిత్రులకు, సహచరులకి, పార్టీ కార్యకర్తలకు ప్రతి ఒక్కరికీ పేరు పేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియచేసుకుంటున్నానని విజయసాయి రెడ్డి ఎక్స్‌లో పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పాలనపై అన్ని వర్గాల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి

(మొదటి పేజి తరువాయి)

వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే, సిఎంగా కెసిఆర్ ఉంటారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎంఎల్ఏ కెటిఆర్ అన్నారు. సిరిసిల్లలో శుక్రవారం పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన అనంతరం సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ ఛైర్‌పర్సన్‌లు, కౌన్సిలర్ల పదవీ కాలం ముగిసిన నేపథ్యంలో స్థానిక తెలంగాణ భవన్‌లో వారిని సత్కరించారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ..పదవీకాలం పూర్తయిన మున్సిపల్ ఛైర్‌పర్సన్లు, కౌన్సిలర్లు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. బిఆర్ఎస్‌కు పోయింది అధికారమే కానీ ప్రజల అభిమానం కాదని, మనలోని పోరాట పటిమ దూరం కాలేదని అన్నారు. కాంగ్రెస్‌తో బిఆర్ఎస్‌ను ప్రజలు పోల్చుకుని చూస్తున్నారని, గత పాలనలో ప్రజలు ఒక్కరోజు కూడా కష్టాలు పడలేదన్నారు.కాంగ్రెస్ అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న గ్రామసభల్లో ప్రజలు కాంగ్రెస్‌పై తిరుగబడుతున్నారని అన్నారు. ప్రజాపాలనలో గత సంవత్సరం డిసెంబర్ నెలలో కోటి ఆరు లక్షల మంది దగ్గర దరఖాస్తులు తీసుకోగా, వాటిని బుట్టదాఖలు చేసి మళ్లీ దరఖాస్తులు కోరడంతో కేవలం జిరాక్స్ సెంటర్ల



వారు మాత్రమే బాగుపడుతున్నారని వ్యాఖ్యానించారు. గ్రామసభల్లో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తీరు వల్ల ప్రజలు అధికారులపై తిరగపడుతున్నారని, దీనివల్ల అధికారులు ఇబ్బందులు పడాల్సి వస్తున్నదన్నారు. గ్రామ సభలకు కాంగ్రెస్ మంత్రులు, శాసనసభ్యులు ఎందుకు హాజరవడం లేదని నిలదీశారు. సోషల్ మీడియాపై కేసులు పెట్టడం, జైళ్లకు పంపడంపై దృష్టి తగ్గించి పాలనపై దృష్టి సారించాలని రేవంత్ సర్కార్‌కు హితవు పలికారు. ప్రభుత్వ ఏడాది పాలనలో రూ. లక్షా 40 వేల కోట్లు అప్పులు తెచ్చారన్నారు. గ్రామాల, పట్టణాల అభివృద్ధికి కొత్తగా నిధులివ్వకపోగా గతంలో బిఆర్ఎస్ ఇచ్చిన నిధులను నిలిపివేశారన్నారు. కాంగ్రెస్ నేతల మాటలు కోటలు దాటుతున్నాయని, చేతలు మాత్రం గడప దాటడం లేదన్నారు. బిఆర్ఎస్ ప్రణాళికాబద్ధంగా పనిచేయడం వల్ల గ్రామాలు పట్టణాలు వృద్ధి సాధించాయన్నారు. దేశంలో 3 శాతం కన్నా తక్కువ జనాభా ఉన్న తెలంగాణకు స్వచ్ఛతలో 30 శాతం అవార్డులు వచ్చాయన్నారు. సమష్టి కృషితోనే ఇది సాధ్యపడిందన్నారు. బిఆర్ఎస్ పాలనలో ఎప్పుడు ఆడ బిడ్డలు నీటికోసం బిందెలు, కుండలతో రో÷-డడెక్కలేదన్నారు. తెలంగాణలో ప్రస్తుతం క్రైమ్ రేట్ పెరిగిందని, మహిళలపై అత్యాచారాలు పెరిగిపోయాయని, గాలి మోటార్లలో తిరుగుతున్న మంత్రులు, ముఖ్యమంత్రి ప్రజా సమస్యలను గాలికి వదిలేశారన్నారు. కోటి 67 లక్షల మంది మహిళలు మహాలక్ష్మి పథకం క్రింద ఇచ్చే రూ.2500 కోసం ఎదురుచూస్తున్నారన్నారు. తులం బంగారం ఎటుపాయె అన్నారు.100 రోజుల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తామని 400 రోజులు గడిచినా ఎందుకు అమలు చేయడం లేదని నిలదీశారు.ఈ కార్యక్రమంలో పారర్టీ నాయకులు చల్మెడ లక్ష్మీనర్సింహారావు, మాజీ ఎంఎల్ఏ సుంకె రవిశంకర్, పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ ఛైర్‌పర్సన్లు జిందం కళచక్రపాణి, రామతీర్థపు మాధవిరాజు, కౌన్సిలర్లు ఇతరులు పాల్గొన్నార

## బనకచర్ల విషయంలో హరీశ్ రావు చేసిన ఆరోపణలు సరికాదు

జనవరి24(జర్నలిస్ట్ వార్త):

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన బనకచర్ల ప్రాజెక్టు అంశంపై తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందించారు. ఈ ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వం అప్రమత్తంగా ఉందన్నారు. బనకచర్ల విషయంలో తమ ప్రభుత్వంపై హరీశ్ రావు చేసిన ఆరోపణలు సరికాదన్నారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఉత్తమ్ కుమార్ మాట్లాడుతూ... బీఆర్ఎస్ హయాంలో నదీ జలాల విషయంలో చాలా నష్టం జరిగిందన్నారు.

తాము అధికారంలోకి వచ్చాక నష్టం తగ్గించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు చాలా పొరపాట్లు చేసిందని, వాటిని తాము సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఏపీ నిర్మిస్తున్న బనకచర్లపై అభ్యంతరాలు తెలుపుతూ ఇప్పటికే కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు లేఖ రాశామన్నారు. ఏపీ పునర్విభజన చట్టానికి ఇది విరుద్ధమని, ఈ ప్రాజెక్టుకు నిధులు కేటాయించవద్దని కేంద్రాన్ని కోరామన్నారు

## టిడిఎస్ పథకం రద్దు కోరుతూ పిటిషన్

### తిరస్కరించిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ, జనవరి24(జర్నలిస్ట్ వార్త): :ఆదాయపు పన్ను చట్టం కింద పన్ను వసూలుకు అనుసరిస్తున్న టీడీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఓ వ్యక్తి సుప్రీం కోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. దీనివల్ల ప్రాథమిక హక్కులకు భంగం కలుగుతోందని తన వ్యాజ్యంలో పేర్కొన్నారు. అయితే, ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించాలంటూ పిటిషనర్‌కు సూచించింది.ప్రతిచోటా అనుసరిస్తున్న టీడీఎస్ విధానాన్ని రద్దు చేయాలంటూ న్యాయవాది అశ్వినీ ఉపాధ్యాయ్ ఈ ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. ఆయన తరఫున మరో లాయర్ అశ్వినీ దూబే ఈ వ్యాజ్యాన్ని వేశారు. టీడీఎస్ విధానం సమానత్వపు హక్కుతో పాటు అనేక ప్రాథమిక హక్కుల్ని ఉల్లంఘిస్తోందని పేర్కొన్నారు. ఎలాగైనా దీన్ని రద్దు చేయాలని కోరారు. దీనిపై వాదనలు విన్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్‌ల సారథ్యంలోని ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. లోపభూయిష్టంగా ఉన్న ఈ వ్యాజ్యాన్ని తాము విచారణకు స్వీకరించలేమని పేర్కొంది. టీడీఎస్ విధానం అన్ని దేశాల్లోనూ అమలవుతోందని గుర్తు చేసింది. కావాలంటే ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించాలని పిటిషనర్‌కు ధర్మాసనం సూచించింది.

# అంబేద్కర్ భవన్ లో జాతీయ బాలిక దినోత్సవం

- ఘనంగా బేటీ బచావో-భేటీ పడావో దశాబ్ది ఉత్సవాలు
- విభిన్న రంగాల్లో బాలికలదే ప్రథమ స్థానం
- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి








**హనుమకొండ/జనవరి 24(జర్నలిస్ట్ వార్త):** విభిన్న రంగాల్లో బాలికలు రాణిస్తూ ప్రథమ స్థానంలో నిలుస్తున్నారని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండలోని అంబేద్కర్ భవన్ లో జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండ జిల్లా మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో బేటీ బచావో-భేటీ పడావో దశాబ్ధి(2015-2025) ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ బాలికల్లోని సృజనాత్మకతను వెలికి తీసే విధంగా చాలా మంచి కార్యక్రమాన్ని నిర్వహించారని అన్నారు. రాణి రుద్రమదేవి పాలించిన జిల్లా ఇది అని పేర్కొన్నారు. జిల్లాలో ఎంతోమంది మహిళా అధికారులు, ప్రజా ప్రతినిధులు ఉన్నారని తెలిపారు. మహిళా ఐఏఎస్ లు జిల్లాలోనే అధికంగా పనిచేశారని చెప్పారు. మహిళలు ఏ విషయంలోనూ తక్కువ కాదు అని, విభిన్న రంగాల్లో మహిళలు రాణిస్తున్నారని పేర్కొన్నారు. మహిళలే ప్రథమ స్థానం సాధిస్తున్నారని అన్నారు. సమాజంలో ఏదైనా కలుషితం కావచ్చు గాని ఒక్క తల్లి ప్రేమ మాత్రం ఎప్పుడు కలుషితం కాలేదన్నారు. ఆడపిల్లలకు తండ్రి పైనే ఎక్కువగా ప్రేమ ఉంటుందన్నారు. బాలికలకు ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించి లింగ వివక్షతను అరికట్టాల్సిన అవసరం ఉందన్నారు. బాలికలను చదువు, ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో ప్రోత్సహించాలన్నారు.







### బేటి బచావో బేటి పడావో దశాబ్ది ఉత్సవాల నిర్వహణ సంతోషం

బేటి బచావో బేటి పడావో దశాబ్ది ఉత్సవాలు పెద్ద ఎత్తున నిర్వహించుకోవడం చాలా సంతోషంగా వుందని వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. ప్రభుత్వాలు, ప్రజల సహకారంతోనే అన్ని కార్యక్రమాలు సక్సెస్ అవుతాయన్నారు. సమాజంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ఎంతో ప్రాధాన్యత ఉండేదన్నారు. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ప్రాముఖ్యతను తెలియజేస్తూ బాలికలు చాలా మంచి ప్రదర్శనను ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో చిన్న కుటుంబాలుగా మారిపోయాయని, తల్లిదండ్రులు బాలికలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. బాలికలు జాగ్రత్త అని చెప్పడమే కాకుండా బాలురకు బయటకు వెళ్ళినప్పుడు మీరు బాలికల జోలికి వెళ్లొద్దనే విషయాన్ని తల్లిదండ్రులూ తెలియజేయాలన్నారు. ఆధునిక యుగంలో పురుషులతో పాటు బాలికలు, మహిళలు అన్ని రంగాల్లో ముందుకెళు_న్నారన్నారు. బాలికలు కాన్ఫిడెన్స్ ని పెంపొందించుకొని ముందుకెళ్లాలన్నారు. బాలికలు, మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సమాజంలో లింగ వివక్షతను రూపుమాపాలన్నారు.

### జాతీయ బాలిక దినోత్సవం తొలుత రాజస్థాన్ రాష్ట్రంలో ప్రారంభించారు

జాతీయ బాలిక దినోత్సవం కార్యక్రమాన్ని తొలుతా రాజస్థాన్ రాష్ట్రంలో ప్రారంభించారని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య తెలిపారు. దేశంలో బాలికల నిష్పత్తి తగ్గుతున్న నేపథ్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని తీసుకువచ్చారన్నారు. జిల్లాలో లింగ నిర్ధారణ పరీక్షల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. బాలికలు చదువులు, వివిధ రంగాల్లో జాతీయస్థాయిలో ర్యాంకులు సాధిస్తున్నారని అన్నారు. క్రమశిక్షణ, కష్టపడే తత్వంతో బాలికలు వివిధ రంగాల్లో ముందంజలో నిలుస్తున్నారని అన్నారు. బాలికలకు కావాల్సిన మౌలిక సదుపాయాలను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, చుట్టుఉన్న వారు ప్రోత్సాహాన్ని అందించాలన్నారు. బాలికలు క్రమశిక్షణ, పట్టుదలతో ఐఏఎస్, ఐపీఎస్, ఇంజనీర్లు, ఆస్ట్రోనాట్స్ కాగలుగుతున్నారని పేర్కొన్నారు. బాలికలందరికీ జాతీయ బాలిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

### బాలికలు మానసిక దృఢత్వాన్ని కలిగి ఉండాలి

బాలికలు మానసిక దృఢత్వాన్ని కలిగి ఉండాలని డిఈవో డి. వాసంతి అన్నారు. అన్ని రంగాల్లో బాలికలు, మహిళలు రాణిస్తున్నారని పేర్కొన్నారు. చదువులోనూ బాలికలు ప్రతిభను చాటాలన్నారు. మానసిక దృఢత్వంతో పాటు శారీరకంగానూ ఫిట్ గా ఉండాలన్నారు. డిఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ విభిన్న రంగాల్లో మహిళలు రాణిస్తున్నారని పేర్కొన్నారు. వైద్య పరంగా జిల్లాలో మహిళలకు వివిధ వైద్య సదుపాయాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. 57వ డివిజన్ కార్పొరేటర్ నల్ల స్వరూప రాణి మాట్లాడుతూ మహిళలు మరింత రాణించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలలు, స్వచ్ఛంద సంస్థల విద్యార్థినులు అద్భుతంగా సాంస్కృతిక ప్రదర్శనలిచ్చారు. పాటలు పాడడంతో పాటు వివిధ గీతాలకు నృత్య ప్తదర్శనలు చేసి అలరించారు. విద్యార్థినుల ఆటాపాటలు సభికులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. విద్యా, సాంస్కృతిక, క్రీడా విభాగాలలో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలకు అతిథుల చేతుల మీదుగా శాలువాలు, ప్రశంసా పత్రాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో బాలికల సంరక్షణ చట్టం నియమాలు, లింగ నిర్ధరణ చేస్తే చట్ట ప్రకారం తీసుకునే చర్యల గురించి తెలిపే పోస్టర్స్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ రాష్ట్ర ఈసీ మెంబర్ ఇ.వి. శ్రీనివాస్ రావు, మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆర్జెడీ ఝాన్సీ లక్ష్మీబాయి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ సుధాకర్, రాజేంద్రప్రసాద్, జిల్లా బాలల పరిరక్షణ అధికారి సౌరం ప్రవీణ్ కుమార్, మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది, జిల్లాలోని వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినులు పాల్గొన్నారు.

---

# జిల్లాలో క్రీడాభివృద్ధికి చర్యలు

## : జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



హనుమకొండ/జనవరి 24(జర్నలిస్ట్ వార్త): జిల్లాలో క్రీడాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. శుక్రవారం హనుమకొండ కలెక్టరేట్ లో క్రీడల అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. హనుమకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కుడా చైర్మన్ వెంకట్రామిరెడ్డి, వరంగల్ మున్సిపల్ మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ డివైఎస్ఓ గుగులోత్ అశోక్ కుమార్, వివిధ క్రీడా సంఘాల నాయకులతో క్రీడాబివృద్ధిపై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేఎన్ఎస్ లోని బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియం, జిమ్నాస్టిక్ హాల్, స్విమ్మింగ్ పూల్ రిపేరింగ్ పనులు, మౌలికవస్తులపై చర్చించారు. కొత్తగా నిర్మిస్తున్న రెజ్లింగ్ హాల్, కబడ్డీ హాల్ పనులపై సమీక్షించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో జేఎన్ఎస్ లో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని చర్చించారు. మున్సిపల్, కుడా ఆధ్వర్యంలో జరుగుతున్న పనులపై సమీక్షించారు. క్రీడా అవసరాలు కావాల్సిన ఫండ్స్ తీసుకురావడానికి కావలసిన ఏర్పాట్లపై చర్చించారు. ఈ కార్యక్రమంలో అథ్లెటిక్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వరదరాజేశ్వర్ రావు, సారంగపాణి, బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి డాక్టర్ రమేష్ రెడ్డి, కుడా అధికారులు, ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను మభ్య పెట్టేందుకే గ్రామసభలు

## -రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



రాయపర్తి/ జనవరి 24 (జర్నలిస్ట్ వార్త): రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సభల పేరుతో ప్రజలను మభ్యపెడుతుందని రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శుక్రవారం మండలంలోని మైలారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడాతూ ప్రజా పాలన పేరుతో ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. గ్రామసభలలో ప్రజలకు జవాబు ఇవ్వాల్సిన అధికారులు దురుసుగా ప్రవర్తిస్తున్నారనీ అన్నారు. రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా పోలీస్ బందోబస్తుతో గ్రామ సభలు నిర్వహించి ప్రశ్నించే గొంతుకలు నొక్కేస్తున్నారనీ అని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేయాలని లేని అక్షంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి, ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, లేతకుల రంగా రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, కుందూరు యాదగిరి రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధులు సంధి దేవేందర్ రెడ్డి, లేతకుల మహేందర్ రెడ్డి, కోలా సంపత్, ఎల్లాస్వామి తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తులను పక్కగా ఆన్లైన్ చేయాలి

## - వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా



వరంగల్ బ్యూరో/జనవరి 24(జర్నలిస్ట్ వార్త): రాయపర్తి తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాన్ని శుక్రవారం వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా సందర్శించి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా, రేషన్ కార్డులపై వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్ ఎంట్రీ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తులను ఎప్పటికప్పుడు పెండింగ్ లేకుండా సంబంధిత వెబ్ సైట్ లో ఎంట్రీలు అయ్యేలా చూడాలని రాయపర్తి తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ లను ఆదేశించారు. ఈ తనిఖీలో జెడ్పి సీఈఓ, ఇందిరమ్మ ఇండ్ల నోడల్ ఆఫీసర్ రామ్ రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ నాగమణి, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉపాధ్యాయుని ఉదారత.




బోథ్/జనవరి24(జర్నలిస్ట్ వార్త): ఇటీవల మండలంలోని దన్నూర్ బి ప్రాథమిక పాఠశాలలో పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుడు సురేష్ వైద్య తన ఉధారతను చాటుకున్నాడు. వివరాలలోకి వెలితే దన్నూర్ బి ప్రాథమిక పాఠశాల లో 13 సంవత్సరాలు ఉపాధ్యాయునిగా పనిచేసిన అభిమానంతో ప్రాథమిక పాఠశాల నుండి ఉన్నత పాఠశాలకు వెళ్లిన విద్యార్థులు తన విద్యార్థులేనని బావించి, శుక్రవారం విద్యార్థులకు ఆటలపోటీలకు, ప్రార్థన సమయం లో ఉపయోగపడుతుందని ఆయన గొప్ప మనస్సుతో సౌండ్ సిస్టంను దన్నూర్ బి ఉన్నత పాఠశాలకు విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 13 సంవత్సరాలుగా విద్యార్థులు వారి తల్లిదండ్రులు, గ్రామస్తులు నాపై చూపిన అభిమానమే వెలకట్టలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు చోప్డే , రావుల శంకర్, వి.డి.సి.సభ్యులు, రాజేశ్వర్ రెడ్డి, డాక్టర్ గంగారాం దీంతోపాటు ఉపాధ్యాయులు బైరి సతీష్ కుమార్ , సుకుమార్, నటేష్, విజయ్ కుమార్ లతో పాటు ప్రాథమిక, ఉన్నత పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# మైలారం గ్రామసభ రసాభాస



రాయపర్తి/ జనవరి 24(జర్నలిస్ట్ వార్త): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన గ్రామసభలు రసభసా సాగుతున్నాయి. వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన గ్రామసభలో ఉద్రిక్త వాతావరణం చేసుకుంది. మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్ ప్రభుత్వ పథకాలు అర్హులకు అందడం లేదని, రైతు రుణమాఫీ ఇంతవరకు పూర్తి కాలేదని అధికారులను ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకులు ఆయనతో వాగ్వాదానికి దిగారు దీంతో ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. పోలీసులు రంగ ప్రవేశం చేసి వారిని అదుపు చేశారు.

# నూతన హెూటల్ ను ప్రారంభించిన జిల్లా అధ్యక్షుడు సలికంటి రాములు



నల్లగొండ/జనవరి24(జర్నలిస్టు వార్త): మిర్యాలగూడ పట్టణంలో నూతన హెూటల్ ను మిర్యాలగూడ పట్టణ అధ్యక్షుడు జమ్మి చెట్టు వేణుగోపాల్, జిల్లా అధ్యక్షుడు సలికంటి రాములు శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణం మున్సిపల్ కాంప్లెక్స్ ఎదురుగా సాగర్ రోడ్ లో కుమ్మరి శాలివాహన సంఘం అన్నపూర్ణ హెూటల్ ప్రారంభోత్సవం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మల్లికంటి రేణు బాబు, పట్టణ ముఖ్య సలహాదారుడు నాదెండ్ల అయ్యన్న, నియోజకవర్గ నాయకులు మలికంటి వెంకటేశ్వర్లు, ఘర్షకోటి సైదులు, కామిశెట్టి శ్రీనివాస్, కుందన పెళ్లి బాలకృష్ణ మరియు కుమ్మర కుల బాంధవులు స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.






# బాలికలు సమాజంలో ఎదుగుటకు ప్రోత్సహించాలి

## - రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

వరంగల్ బ్యూరో/జనవరి 24(జర్నలిస్ట్ వార్త): సమాజంలో వివిధ రంగాల వారీగా ఆడపిల్లల ఎదుగుదలకు ప్రోత్సహించాలని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. శుక్రవారం జాతీయ బాలిక దినోత్సవం- 2025, జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం-2025(ఈ నెల1నుండి 31) పురస్కరించుకొని బల్దియా పరిధి 41 వ, డివిజన్ శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డా: సత్య శారదా, అదనపు కలెక్టర్ సంధ్య రాణి, కార్పొరేటర్ పోశాల పద్మ లతో కలిసి మంత్రి కొండా సురేఖ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయలక్ష్మి, డి డబ్ల్యూఓ రాజమణి, డిఈఓ జ్ఞానేశ్వర్, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, ఎంవిఐ జయపాల్ రెడ్డి బల్దియా అదనపు కమిషనర్ జోనా, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీమతి కొండ సురేఖ ఆడపిల్లలను రక్షించాలని ప్రతిజ్ఞ చేయించి,భేటీ బచావో బేటి పడావో పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆడపిల్లల లింగ నిష్పత్తిని కాపాడటం, వారికి విద్యను చేరువ చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం భేటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని తీసుకొచ్చి పదేళ్లు పూర్తి చేసుకుందన్నారు. బాలికలు లింగ వివక్షను అధిగమించి తమ కలలను సాధించుకునేందుకు ఈ కార్యక్రమం మెరుగైన వాతావరణాన్ని కల్పించిందని అన్నారు. బాలికలలో ఏకాగ్రత, సమన్వయం, పోటీతత్వం ఉంటేనే భవిష్యత్తు ఉంటుందన్నారు.

అర్ధరాత్రి ఆడపిల్ల స్వేచ్ఛగా తిరిగితేనే స్వాతంత్ర్యం వచ్చినట్టు గాంధీ తెలిపారని, నేడు అమ్మాయిలకు భద్రత అంతట కరువైందని, వయస్సుతో సంబంధం లేకుండా అమ్మాయిలపై అఘాయిత్యాలు జరుగుతున్నాయని, ఆడ పిల్లలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. మొబైల్ ఫోన్లవల్ల మంచి కంటే చెడు ఎక్కువ ఉందని పేర్కొన్నారు. అమ్మాయిలను సెల్ఫోన్లకు దూరంగా ఉండాలని సూచించారు. బాలికలు ఇష్టపడి చదివి తల్లితండ్రుల ఆశయాలను సాకారం చేస్తూ భవిష్యత్తులో ఉన్నత స్థానాలు అధిరోహించి, భావి భారత పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.

### రోడ్డు ప్రమాదాలు బాధ్యతారాహిత్యం

### : మంత్రి కొండా సురేఖ

ప్రమాదాల బారిన పడకుండా, విలువైన ప్రాణాలను కాపాడుకునేందుకు వాహనాలు నడిపే సమయంలో ప్రతి ఒక్కరు విధిగా హెల్మెట్, సీట్ బెల్టు ధరించాలని మంత్రి కొండా సురేఖ అన్నారు. నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం కారణంగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని ఎంతోమంది నిండు ప్రాణాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్న వారు నిండు ప్రాణాలను కోల్పోతుండగా, వారి కుటుంబాలకు తీరని నష్టం కలిగిస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, చిన్నచిన్న సరదాలకు పోయి నిర్లక్ష్యంతో వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడి తల్లిదండ్రులకు తీరని శోకం మిగిల్చవద్దని హితవు పలికారు. రోడ్డు దుర్ఘటనలలో అత్యధికంగా ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతూ ప్రాణాలు కోల్పోతున్నారని, ఎంతోమంది క్షతగాత్రులుగా మారుతున్నారని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ హెల్మెట్ ధరించి వాహనాలు నడిపితే దాదాపు 90 శాతం వరకు ప్రాణాపాయం బారి నుండి తమను తాము కాపాడుకునేందుకు ఆస్కారం ఉంటుందని సూచించారు. ప్రమాదాల నియంత్రణ కోసం వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ, నిబంధనల మేరకు జరిమానాలు విధించడం వంటివి చేస్తున్నప్పటికీ, ఎవరికివారు ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటించినప్పుడే ప్రమాదాలకు కళ్లెం వేయవచ్చని సూచించారు. బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా అవగాహన ర్యాలీలో మంత్రి, కలెక్టర్ పాల్గొన్నారు. పలు పోటీల్లో గెలుపొందిన విజేతలకు మంత్రి, మేయర్, కలెక్టర్ జ్ఞప్తిక, ప్రశంసా పత్రాలను అందజేశారు.

### ప్రభుత్వ పాఠశాలల్లో ఈ ప్రభుత్వం డైట్ చార్జీలను పెంచింది

### : నగర మేయర్ గుండు సుధారాణి

ప్రభుత్వం బాలికల ఆరోగ్యం సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడంతో పాటు డైట్ చార్జీలను పెంచిందని వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. ఈ సంవత్సరం బాలిక



భవిష్యత్తుతో పాటు సంరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. చిన్నతనం నుండే తల్లిదండ్రులు పిల్లలకు మంచి విద్యాబుద్ధులు నేర్పించాలన్నారు. సమాజంలో మార్పు వచ్చినప్పుడే మహిళలకు రక్షణ ఉంటుందని పేర్కొన్నారు.

### అబ్బాయిలతో సమానంగా అమ్మాయిల ప్రాధాన్యతనిస్తున్నారు:

### వరంగల్ జిల్లా కలెక్టర్

ప్రస్తుత సమాజంలో పురుషులు చేయని కొన్ని కార్యాలు మహిళలు సాధించారని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా చెప్పారు. మిగతా మహిళలు, ఆడపిల్లలు వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని ఆకాంక్షించారు. రవాణా శాఖ ఆధ్వర్యంలోనెల రోజుల పాటు విస్తృత స్థాయిలో కార్యక్రమాలను నిర్వహిస్తూ, ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నట్లు తెలిపారు.



# కర్పూరి ఠాగూర్ 101వ జయంతి వేడుకలు

నల్గొండ/జనవరి24(జర్నలిస్టు వార్త): మడమ తిప్పని మహా నాయకుడు భారతరత్న జన నాయకుడు కర్పూరి ఠాగూర్ అని రాష్ట్ర కార్యదర్శి ఆలగడప గిరిధర్ నాయి అన్నారు.

కర్పూరి ఠాగూర్ 101 వ జయంతి పురస్కరించుకొని శుక్రవారం నాయి బ్రాహ్మణ సేవా సంఘం గౌరవ అధ్యక్షులు జంపాల సత్యనారాయణ, జిల్లా నాయకులు ఎలుగ పల్లి కృష్ణమూర్తి, పట్టణ అధ్యక్షులు రాయించి నరసింహ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి ఆలగడప గిరిధర్ నాయి హాజరై కర్పూరి ఠాగూర్ 101 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కర్పూరి ఠాగూర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. బీహార్ రాష్ట్రంలోని సమిష్టిపూర్ జిల్లా పితాంజయ గ్రామంలో ఒక నిరుపేద నాయి



బ్రాహ్మణ(మంగలి) కుటుంబంలో 1924లో జనవరి 24న గోకుల్ ఠాగూర్ రామ్ దులారీ దేవి దంపతులకు ఆయన జన్మనిచ్చారు.సమాజంలోని అణగారిన వర్గాల కోసం కర్పూరి ఠాగూర్ ఎప్పుడు శ్రమించడాన్నారు. సామాజిక న్యాయం అనేది జీవితం కాదని తాను రాజకీయ వ్యవహారాలలో క్రియాశీలంగా పనిచేసాడని గుర్తు చేశారు. రాజకీయ్యం ప్రధాన శక్తి అని ఆయన ప్రవేశపెట్టిన కర్పూరి ఫార్ములా, సామాజిక సమానత్వానికి గట్టి పునాది వేసిందన్నారు.రాజకీయ ఒత్తిళ్లను ఎదుర్కొంటూనే సామాజిక న్యాయాన్ని స్థాపించడంలో ఆయన చూపించిన ధైర్యం అద్భుతమన్నారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడమే ఆయన జీవితంలో ప్రధాన లక్ష్యంగా నిలిచిందన్నారు.దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసి చురుకైన పాత్ర పోషించి మరణాంతరం 36 సంవత్సరాల తర్వాత దేశంలో అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్న అందుకోవటం అత్యంత అరుదైన ఘనత అన్నారు. గొప్ప వ్యక్తుల్లో ఒకరైన భారతరత్న కర్పూరి ఠాగూర్ అని,కర్పూరి ఠాగూర్ 1970-71, 1977-79 మధ్య రెండు పర్యాయాలు బీహార్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పని చేశారని గుర్తు చేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎలగపల్లి కృష్ణమూర్తి,జంపాల పాండు,మేడిపల్లి సైదులు,మానియాస్ యాదగిరి, ఎలగపెల్లి రమేష్, నాగబెల్లియాదగిరి,ఆర్గనైజర్ శ్రీకాంత్,రాము, యువ రాజు,నాయి బ్రాహ్మణ పట్టణ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ క్షేత్రంలో మిర్చీ పంటను పరిశీలించిన మంత్రి తుమ్మల



దమమ్మపేట/జనవరి24(జర్నలిస్ట్ వార్త): గండుగులపల్లి గ్రామంలోని తన వ్యవసాయ క్షేత్రంలో పండిన మిర్చి పంటను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం పరిశీలించారు. వ్యవసాయ క్షేత్రంలో పండిన పలు రకాల మిరప వేరైటీలను పరిశీలించివారు మాట్లాడుతూ రైతులు మెలి రకమైన లాభ సాటి పంటల రకాలు ఎంచుకుని వ్యవసాయం చెయ్యాలి అని రైతులకు సూచించారు. రైతును రాజు చెయ్యడమే లక్ష్యం గా రేవంత్ సర్కార్ పని చేస్తుందన్నారు. అందుకు నిదర్శనం గా కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన వెంటనే ఏక కాలంలో రెండు లక్షల రూపాయలు ఋణ మాఫీ చేసిందని రైతులకు గుర్తు చేశారు. ఆరు గ్యారంటీ ల అమలు చేసేందుకు అన్నివిధాలుగా ప్రణాళికలు సిద్ధమవుతున్నట్లు వివరించారు. పేద ప్రజా అభ్యున్యాతికి కాంగ్రెస్ పార్టీ పాటు పడుతుందని పేర్కొన్నారు.త్వరలో జరుగనున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించాలని తెలిపారు. అందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కంకణ బద్దులై గ్రామాల్లో సైనికులై కాడాల్సిన అవసరం ఉందన్నారు.

# నేటితో ముగిసిన గ్రామసభలు

## -గ్రామ సభ లలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించిన అధికారులు



కల్లూరు/జనవరి24(జర్నలిస్ట్ వార్త): తెలంగాణా రాష్టం ప్రవేశ పెట్టిన అభివృద్ధి పధకాలు అమలు కొరకు మరో నాలుగు పథకాలు ప్రవేశం పెట్టిన విషయం తెలిసినదే. అందులో బాగం గా లబ్ధిదారులు ఎంపిక కొరకు గత కొన్ని రోజుల గా రాష్టం లో జిల్లాలలో స్పెషల్ అధికారులు, పంచాయితీ కార్యదర్శి ల సమక్షంలో సర్వేలు నిర్వహించి అడేటాను ప్రభుత్వం వారికీ పంపడం జరిగింది. ఈ నాలుగు పధకాలకు లబ్ధిదారులు ఎంపిక కొరకు అర్హులు గా లిస్ట్ ని విడుదల చెయ్యడం జరిగింది. ఆ లిస్ట్ ని గ్రామ సభలు ద్వారా అర్హులు జాబితాను ప్రజల సమక్షంలో ప్రవేశ పెట్టారు.ప్రవేశ పెట్టిన లబ్దిదారులు విష్యం లో అభ్య%శీ%తరాలు, నిజమైన అర్హత కలిగిన వారు అర్హులు గా గుర్తించ బడనట్లు,అట్టి వారిని మరల దరఖాస్తు చేసుకునే అవకాశం ఈ గ్రామ సభ ద్వారా అవకాశం కలిపించారు.వారి దరఖాస్తు లు చేసుకోవడానికి శుక్రవారం చివరి రోజు కావడం తో గ్రామ సభల వద్ద బారులు తిరారు.ఈ గ్రామ సభ ల వద్ద పధకాల కొరకు దరఖాస్తు చేసుకున్న అప్లికేషన్ లని పరిశీలన చేసి వారిని అర్హులు గా ప్రకటించడం జరుగుతుంది అని అధికారులు తెలిపారు. ఈ మూడు రోజుల గ్రామ సభలో జిల్లా లో 589 గ్రామ పంచాయితీ ల నుండి 1,43,682 నూతన దరఖాస్తు లు వచ్చినట్లు అధికారుల సమాచారం.

# నెహ్రూ యువ కేంద్ర మై భారత్ వాలంటీర్లకు రోడ్ సేఫ్టీ అవగాహన

## - ముఖ్య అతిథులుగా హాజరైన ట్రాఫిక్ సీఐ రామకృష్ణ




వరంగల్ క్రైం/జనవరి 24(జర్నలిస్ట్ వార్త): వరంగల్ జిల్లాలోని నెహ్రూ యువ కేంద్రం జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ ఆదేశానుసారం నేషనల్ రోడ్ సేఫ్టీ అవేర్నెస్ ప్రోగ్రాం శుక్రవారం తాళ్ల పద్మావతి ఫార్మసీ కాలేజ్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ ట్రాఫిక్ పోలీస్ సంయుక్త ఆధ్వర్యంలో మై భారత్ వాలంటీర్లకు వరంగల్ ట్రాఫిక్ సిఐ రామకృష్ణ అవగాహన కల్పించారు. నెహ్రూ యువ కేంద్ర ఏసిటీ బానోతు దేవిలాల్, డైరెక్టర్ తాళ్ల వరుణ్, ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్ రావు, అధ్యాపకులు నెహ్రూ యువ కేంద్ర మై భారత్ వాలంటీర్లకు రోడ్ సేఫ్టీ అవగాహనతో గొప్ప సందేశాన్ని అందించారు. పోలీస్ స్టేషన్ లో ట్రాఫిక్ రూల్స్ పట్ల శిక్షణ పొందిన వాలంటీర్లు రోడ్డు భద్రత సంస్థ ప్రతి సంవత్సరం జనవరి 1వ, తేదీ నుంచి 31 తేదీ వరకు రోడ్డు భద్రతపై అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. ప్రతి వాహనదారుడు తాను మంచి స్థితిలోనే వాహనం నడుపుతున్నామను అనుకుంటారు అంతే ఎదుట వచ్చే వాహనం ఎలా వస్తుందో గుర్తించలేరు. అటువంటి పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు ట్రాఫిక్ రూల్స్ పాటించి, ట్రాఫిక్ సిగ్నల్స్ అనుసరించి తమతమ గమ్యస్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ట్రాఫిక్ రూల్స్ రోడ్డు భద్రత పాటిద్దాం, ప్రమాదాల నివారిద్దాం, రోడ్డు భద్రతా మనందరి బాధ్యత, ట్రాఫిక్ రూల్స్ పాటిద్దాం పోలీసులకు సహకరిద్దామని తెలియజేస్తూ, ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, యువజన సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ వార్త
TELTEL/2023/87607
శనివారం 25 జనవరి 2025

# రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరు పాటించాలి

**-సెల్ ఫోన్ మాట్లాడుతూ.. మద్యం, సేవించి, నిద్ర,మత్తులో వాహనాలు నడపవద్దు.. -విలువైన ప్రాణాలను కాపాడుకోవాలి**

**విద్యార్థులకు అవగాహన కల్పించిన -వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్**





వైరా/జనవరి24 (జర్నలిస్ట్ వార్త): ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను తమ వంతు బాధ్యతగా పాటించి, రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికికృషి చేయాలని వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఏ. వరప్రసాద్ అన్నారు.శుక్రవారం మధిర పట్టణంలోని శ్రీనిధి కాన్వెంట్ స్కూల్ లో రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూద్విచక్ర వాహనంపై వెళ్లేటప్పుడు డ్రైవర్ తో పాటు వెనక కూర్చున్న వ్యక్తి కూడా హెల్మెట్ ధరించాలి అని తెలిపారు. కారు లో వెళ్లేటప్పుడు సీట్ బెల్ట్ ను తప్పకుండా వాడాలన్నారు.వాహనాలను అతివేగంగా నడిపి ప్రమాదాలకు గురి కావద్దని ,మద్యం మత్తులో వాహనాలను నడపవద్దని వాహనాలను నడిపేటప్పుడు మీ కుటుంబ సభ్యులు మీకు గుర్తొచ్చే విధంగా ఉండాలని ఆయన అన్నారు.ఎందుకంటే ప్రమాదం జరిగి ఏదైనా జరగదని జరిగితే ఆ కుటుంబం ఏ విధంగా ఇబ్బందులు పడుతుందో గమనించాలన్నారు. అదేవిధంగా ప్రతి వాహనదారుడు వాహన ధృవపత్రాలు కలిగి ఉండి లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని అతివేగంగా వాహనాలు నడపద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవిచందర్, స్కూలు యాజమాన్యం, ఉపాధ్యాయులు విద్యార్థులు రవాణా శాఖ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సకాలంలో ఎరువులు అందించాలి

**-సొసైటీ అధికారుల నిర్లక్ష్యం రైతులకు శాపం**

**-ఎరువుల కోసం పడిగాపులు -కార్యాలయం ముందు రైతుల ఆందోళన**



కల్లూరు/జనవరి24(జర్నలిస్ట్ వార్త): మండల పరిధిలో చెన్నూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో రైతులు యురియ కట్టల కోసం పడిగాపులు కాస్తూ సకాలంలో ఎరువులు అందించాలని నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాదాల వెంకటేశ్వరరావు, జాలా అప్పారావు, కిలారు నగేష్, మట్టూరి స్టాలిన్ మాట్లాడుతూ సొసైటీ పరిధిలో 6 గ్రామాలలో 7 వేల పైబడి రైతులు వున్నారని 20వేల పైబడి ఎకరాలు వరి పంట సాగు చేస్తున్నామని సకాలంలో సొసైటీ అధికారులు ఎరువులు అందించకపోవడంతో ఆందోళన చెందాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక యూరియా కట్ట ప్రభుత్వం ద్వారా 266 రూపాయలు ఉండగ హమాలి కూలీతో అదనముగా 275 రూపాయలు తీసుకుంటున్నారని తెలిపారు.సరైన సమయంలో సొసైటీ అధికారులు ఇండెంట్ పెడితే రైతులకు ఇలాంటి పరిస్థితి వచ్చేది కాదని వారు నిర్లక్ష్యం మూలాన రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆరోపించారు సీఈవో బాధ్యతాయుతంగా పనిచేయకపోవడం వలన ఈ పరిస్థితి దాపురించిందని రైతులు అన్నారు. ఎరువులలో దువ్వ, గడ్డలు పనికిరాని ఎరువులు కట్టబెడుతున్నారని సొసైటీ అధికారులపై ఆరోపనలు చేశారు. దమ్ముల సీజన్లో కావాల్సిన ఎరువులు విషయంలో ఏమాత్రం కూడా అధికారులు చొరవ చూపడం లేదని బ్లాక్ మార్కెట్లో ఎక్కువ ధరకు కొనుగోలు చేయవలసిన పరిస్థితి వస్తుందని అన్నారు.సొసైటీఅధికారుల నిర్లక్ష్యంతోనే రైతులకు శాపంగ మారిందని,మాటలతో కాలం వెళ్ళబుచ్చుతున్న పరిస్థితి ఉన్నాయని అన్నారు. ఇప్పటికైనా అధికారులు తగిన చర్యలు చేపట్టి రైతులకు సకాలంలో ఎరువులు అందించే విధంగా చూడాలని రైతులకు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో రాధాకృష్ణ, కొంగల అప్పారావు,కృష్ణయ్య, ఏలూరు వెంకట్రామయ్య, కంచపోగు వెంకటి పలువురు రైతులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన గొల్లగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు..





తల్లాడ/జనవరి24(జర్నలిస్ట్ వార్త): తల్లాడ మండలంలోని గొల్లగూడెం గ్రామంలో ఈజీఎస్ నిధులు ద్వారా అంతర్గత సీసీ రోడ్లు అంచనా విలువ 24.55 లక్షల సీసీ రోడ్లు నిర్మాణం చేపట్టగా శుక్రవారం మాజీ సర్పంచ్ గుండ్ల వెంకటేశ్వర్లు ఇంటి నుంచి ప్రాథమిక పాఠశాల వరకు నిర్మాణ కార్యక్రమాన్ని భూమి పూజ చేసి సిసి రోడ్లను ప్రారంభించారు . అనంతరం గొల్లగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ గొల్లగూడెం గ్రామంలో సిసి రోడ్లు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయాన్ని మన సత్తుపల్లి ఎమ్మెల్యే లు , మట్టా రాగమయి కి,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ , దృష్టికి తీసుకువెళ్లగా వారు వెంటనే స్పందించి నిధులను మంజూరు చేశారని గొల్లగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ , మాజీ సర్పంచ్ గుండ్ల వెంకటేశ్వర్లు, ఇస్నేపల్లి వెంకటేశ్వర్లు, ముత్తయ్య బొడ్డు, నరసింహ గుండ్ల , సంగెపు వెంకటేశ్వర్లు , గోపయ్య, జోగారావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గుడుంబా కేంద్రాలపై ఎక్సైజ్ దాడులు

**- ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసిన సీఐ స్వరూప**



పర్వతగిరి/జనవరి 24(జర్నలిస్ట్ వార్త): పర్వతగిరి మండల పరిధిలో ఎక్సైజ్ అధికారులు శుక్రవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. వర్ధన్నపేట ఎక్సైజ్ సీఐ స్వరూప ఆధ్వర్యంలో పలుచోట్ల దాడులు చేపట్టారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ తెలిపిన వివరాల ప్రకారం పర్వతగిరి మండల పరిధిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహణ పర్వతగిరి పెద్ద తండ, సీత్య తండ తండ, గూగులోత్ తండ గ్రామ పరిసరాలలో ఎక్సైజ్, టాస్క్ ఫోర్స్ అధికారులు, సిబ్బంది నాటు సారాయి కేంద్రాలపై దాడులు చేపట్టి (1)నూనవత్ మోహన్ (2) నూనవత్ భీమాపై కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. ఈ దాడులలో 18లీటర్ల నాటు సారాయి, 200 కేజీల నల్లబెల్లం 30 కిలోల పటిక, కిలోల చక్కర, ఒక్కమొబైల్ (రెడ్ మీ) ఫోన్ స్వాధీన చేసుకుని 700 లీటర్ల బెల్లం పానకం ధ్వంసము చేయడం జరిగిందన్నారు. ఈ దాడులలో ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ స్వరూప, డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ వరంగల్, ఇన్స్పెక్టర్ రమేశ్ చెందర్, ప్రొహిబిషన్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ సరిత, హెడ్ కానిస్టేబుల్ శ్రీధర్, కానిస్టేబుల్స్ రమేశ్ బాబు, వంశీకృష్ణ, ఇర్ఫాన్, పరుశురాం, సంతోష్, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శం గా నిలుస్తున్న ఉపాధ్యాయులు

**-స్కూల్ ఆవర్ణ లో కూరగాయల సాగు**



కల్లూరు/జనవరి24(జర్నలిస్ట్ వార్త): కల్లూరు మండలం కొర్ల గూడెం గ్రామం ప్రాథమికొన్నత పాఠశాల లో ఆర్గానిక్ పద్దతిలో కూరగాయలు పండిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు ఉపాధ్యాయులు. స్కూల్ అవర్ణం లో ఉన్న కాళీ ప్రదేశం లో కూరగాయలు, ఆకుకూరలు విత్తనాలు తెచ్చి వాటికీ బోదెలు చేసి మొక్కలు నాటి. మొక్కలకు నీటిని అందిస్తూ పశువుల ఎరువు మాత్రమే వేస్తూ సేద్యం చేస్తున్నారు.ఈ సాగు ద్వారా వచ్చిన కురగాయాలు, ఆకు కూరలు, స్కూల్ లో చదువుతున్న పిల్లలకు మిడ్డే మిల్స్ లో కూరలకు ఉపయోగించడం విశేషం.ఈ విష్యం తెలుసుకున్న వారు ఉపాధ్యాయులు ని విద్యార్థులను అభినందిస్తున్నారు.

# వర్ధన్నపేట మున్సిపల్ పాలకవర్గం వీడుకోలు

**- సన్మానించి వర్ధన్నపేట ఎమ్మెల్యే, డీసీసీబీ చైర్మన్**



వర్ధన్నపేట/జనవరి 24(జర్నలిస్ట్ వార్త): వర్ధన్నపేట పురపాలక సంఘం వార్డు కౌన్సిలర్లు తమ పదవికాలం విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం వర్ధన్నపేట పట్టణం పురపాలక సంఘ కార్యాలయంలో పాలకవర్గ వీడ్కోల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు హాజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, చైర్మన్ ఆంగోతు అరుణ, వైస్ చైర్మన్ కోమండ్ల ఎలెందర్ రెడ్డి, కౌన్సిలర్లు ప్రతీ ఒక్కరిని శాలువాతో సత్కరించి, వీడుకోలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం ప్రతినిధులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, వర్ధన్నపేట ఎమ్మార్వో విజయ్ సాగర్, ఎంపీడీఓ వెంకటరమణ, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొని వీడుకోలు తెలిపారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయి




నల్లగొండ/జనవరి 24(జర్నలిస్ట్ వార్త): అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని 42వ వార్డు కౌన్సిలర్ సత్యవేణి శ్రీనివాస్ అన్నారు. 42వ వార్డు సీతారాంపురం లో ప్రజా పాలనలో భాగంగా శుక్రవారం వార్డు సభ ను స్థానిక నవజీవ స్కూల్ దగ్గర నిర్వహించారు. వార్డ్ సభను డిఇ వెంకన్న, వార్డ్ ఆఫీసర్ మనీషా రేషన్ కార్డు కొరకు ఇందిరమ్మ ఇండ్ల కోసం కొత్త రేషన్ కార్డుల కోసం మరియు రేషన్ కార్డులో పేర్లు చేర్పులపై దరఖాస్తుదారుల నుండి అప్లికేషన్లు పరిశీలించి తీసుకుంటున్న వార్డు కౌన్సిలర్ చీదల్ల సత్య వేణి శ్రీనివాస్ లతో కలిసి అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ 42వ వార్డు ప్రజలు ఎవరు కుడా అధైర్య పడాల్సిన అవసరం లేదు అని మన సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మన ప్రియతమ ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఆధ్వర్యంలో దఫలవారీగా ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుంది అని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయి అన్నారు.ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, ధనుంజయ,కాలనీవాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



వర్ధన్నపేట/జనవరి 24(జర్నలిస్ట్ వార్త): వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా గౌరవ అధ్యక్షులు ఐత ప్రవీణ్ కుమార్తెలకు నూతన వస్త్ర ఫలంకరణ కార్యక్రమం చేపట్టారు. శుక్రవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఈ కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, టౌన్ అధ్యక్షులు మైస సురేష్, మాజీ జెడ్పిటిసి కమ్మగొని ప్రభాకర్ గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు పత్రి భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నారుగూడెం హైస్కూల్లో ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం

**-హాజరైన ఐసీడీఎస్ సూపర్వైజర్ సత్యవతి**





తల్లాడ/జనవరి 24(జర్నలిస్ట్ వార్త): మండల పరిధిలోని అన్నారుగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్వాడి కేంద్రంలో జాతీయ బాలికల దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ సత్యవతి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని అన్నారు. బాలికలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ సందర్భంగా బాలికల ఆవశ్యకత గురించి ఆమె క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెడ్మాస్టర్ గిరిజ, అంగన్వాడీ టీచర్ లు కోపెల మీనా కుమారి, కోటేశ్వరి, నర్సమ్మ,ఆయా ఇశ్నపల్లి ఇన్నర్శ, విద్యార్థినీలు, చిన్నారులు పాల్గొన్నారు.